# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

## ములుగు
## జయశంకర్ భూపాలపల్లి

బుధవారం 1 నవంబర్ 2023
WEDNESDAY, NOVEMBER 1, 2023

MULUGU
JAYASHANKAR BHUPALPALLY

పేజీలు
PAGES : 12


## మీ బిడ్డగా వస్తున్నా.. గెలిపించి అసెంబ్లీకి పంపండి

8లో



గోవిందరావుపేట : చల్వాయిలో ఎమ్మెల్యే అభ్యర్థి నాగజ్యోతికి బోనం, బతుకమ్మలతో స్వాగతం పలుకుతున్న మహిళలు, బీఆర్ఎస్ నాయకులు

- కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మొద్దు
- ఆలోచించి ఓటు వేయండి... అభివృద్ధికి పట్టం కట్టడి
- లక్నవరం సరస్సుకు దేవాదుల నీటిని మళ్లిస్తాం..
- గోవిందరావుపేట ప్రచార ర్యాలీలో ములుగు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి

- స్వరాష్ట్రంలోనే సర్కారు కొలువుల కుంభమేళా
- వివిధ శాఖల్లో భారీగా అవకాశాలు కల్పించిన బీఆర్ఎస్ సర్కారు
- ముఖ్యంగా నీటిపారుదల, పోలీస్, విద్య, వైద్య, వ్యవసాయ శాఖల్లో మస్తు జాబ్‌లు
- టీఎస్పీఎస్సీ గ్రూప్స్ ద్వారా అనేక ఉద్యోగాలు
- మారుమూల ప్రాంతవాసులకూ నౌకర్లు.. ఐటీ కంపెనీల్లో ఉద్యోగాలు అదనం




4లో



# పైసలిచ్చుడు లేదు.. పైరవీకి తావులేదు..

### ఉమ్మడి జిల్లాలో పారదర్శకంగా వేలాది కొలువుల భర్తీ

పైరవీలు.. పైసా లంచం ఇచ్చే పనిలేకుండానే స్వరాష్ట్రంలో నిరుద్యోగ యువతకు సర్కారీ కొలువులు దక్కాయి. 2014 తర్వాత తెలంగాణ ప్రభుత్వం వివిధ శాఖల్లో భారీగా ఉద్యోగాలు భర్తీచేయగా, ఉమ్మడి జిల్లాలో వేలాది మందికి అవకాశాలు లభించాయి. ముఖ్యంగా నీటిపారుదల, పోలీస్, విద్య, వైద్య, వ్యవసాయ శాఖలతో పాటు గ్రూప్స్ ద్వారా అనేక ఉద్యోగాలు దక్కగా పేద, మధ్య తరగతి కుటుంబాల్లో వెలుగులు నిండాయి. రెక్కల కష్టంతో పిల్లలను చదివించిన తల్లిదండ్రులకు, కొలువులతో బీఆర్ఎస్ సర్కారు చేయూతనందించడంతో వారి సంతోషానికి అవధుల్లేకుండా పోయాయి. ఈ సందర్భంగా పలువురు తల్లిదండ్రులు, నౌకర్లు పొందినవారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం పారదర్శకంగా చేపట్టిన నియామకాల ప్రక్రియ వల్లే తమ కల నెరవేరిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

*-ములుగు/జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 31 (నమస్తే తెలంగాణ)*

### యువతకు చాలా అవకాశాలున్నయ్..

దేవరుప్పల : మిగతా రాష్ట్రాలతో పోల్చితే మన తెలంగాణలో యువతకు ఉద్యోగావకాశాలు పుష్కలంగా ఉన్నాయి. పట్టుదలతో వాటిని అందిపుచ్చుకోవాలి. తెలంగాణలో ప్రస్తుతం ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలు చాలా ఉన్నాయి. నేను బీటెక్ పూర్తి కాగానే రాష్ట్ర ప్రభుత్వం వేస్తున్న అన్ని పోస్టులకు అప్లయ్ చేసిన. మొదట ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ వచ్చింది, కానీ చేయలేదు. రెండోసారి పంచాయతీ కార్యదర్శి జాబ్ వస్తే ఆరు నెలలు చేశాను. ఆ తర్వాత కానిస్టేబుల్ వచ్చింది. కానీ ఎస్సై కావాలనుకున్నా. పట్టుదలతో పరీక్ష రాసి జాబ్ కొట్టాను. ప్రస్తుతం ఖమ్మం పట్టణంలో చేస్తున్నా. వీటి మధ్యలో సింగరేణిలో ఉద్యోగం కూడా వచ్చింది. మా నాన్న చాలా కష్టపడి చదివించిండు. అందుకు ఫలితం దక్కింది. చాలా సంతృప్తిగా ఉంది. ఇదంతా కేసీఆర్ సర్కారు వల్లే సాధ్యమైంది. యువత అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే ఏదైనా సాధించవచ్చు, ఉద్యోగాలు మన దగ్గరికే రావు కాదా.

**- జాటోత్ రమేశ్ నాయక్, ఎస్సై, మాల్యాతండా, దేవరుప్పల**

- కర్ణాటక డబ్బులతో ఇక్కడి ప్రజా ప్రతినిధుల కొనుగోలు
- సీతక్కది అవినీతి రాజకీయం..
- కర్ణాటక నుంచి రూ.90కోట్లు
- నిజంలేకుంటే మేడారం తల్లుల వద్ద సీతక్క ప్రమాణం చేయాలి.. నాయకుడి స్థాయిని బట్టి రేటు..
- కాంగ్రెస్‌కు ఓటేస్తే గూండాయిజమే
- బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే ప్రజాహితం
- ములుగు నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

8

## సంచులక్కగా సీతక్క



సమావేశంలో మాట్లాడుతున్న ములుగు నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పోచంపల్లి, పక్కన పార్టీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు



## కాంగ్రెస్ మాటలు నమ్మొద్దు

- నన్ను ఆశీర్వదించండి అండగా ఉంటా
- బీఆర్ఎస్ భద్రాచలంఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు
- చర్ల రోడ్డులోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఎలక్ట్రికల్ యూనియన్‌తో సమావేశం

8

మాట్లాడుతున్న భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు

## కాంగ్రెస్‌కు ఓటేస్తే రౌడీ రాజ్యమే..

- జిల్లాకు 500 పడకల దవాఖాన, మైనింగ్ ఇంజినీరింగ్ కళాశాలను తీసుకొస్తా
- భూపాలపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర
- వరంగల్‌కు పోటీగా భూపాలపల్లిని గండ్ర అభివృద్ధి చేశారు
- ఎమ్మెల్సీ సారయ్య
- గోరికొత్తపల్లి మండలంలో ఆత్మీయ సమ్మేళనాలు, భూపాలపల్లి మున్సిపాలిటీలో ప్రచారం

ఆ పార్టీలో అసమ్మతి సునామీ మొదలైంది

జండుబామ్ పెట్టుకొని ఏడ్చే వారి మాటలు నమ్మొద్దు

ప్రత్యేక దృష్టితో విలీన గ్రామాలను అభివృద్ధి చేశా

బీఆర్ఎస్ పేదలకు ఆక్సిజన్ ఇచ్చేపార్టీ

8



ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణన్న వెంటే తామంతా అంటూ మద్దతునిస్తున్న వేశాలపల్లి గామ మహిళలు